


# మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ ఖుష్బూ గుప్తా

2

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 25 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 08




# సర్కారు బడి... అపవిత్రం



## పాఠాలు నేర్పిన బడిలోనే మద్యం తాగుడు

## పర్యవేక్షణ లోపమే కారణమా

## దాతలు ఇచ్చిన సీసీ కెమెరాలు సైతం ధ్వంసం

వలిగొండ/ అక్షిత న్యూస్: రాత్రయితే చాలు ఈప్రాంతం సిట్టింగులకు ఆవాసమవుతుంది. ఆకతాయిల చేష్టలకు అడ్డుపడే వారే లేరన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. మందుబాబులకు అడ్డాగా మారి పరిసరాలు ఖాళీ బీరు, మద్యం సీసాలతో దర్శనమిస్తున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో, వెంచర్లలో, గ్రామ శివారులో పోలీసులకు పట్టుబడతామనే భయంతో పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ఈ ప్రాంతాన్ని ఎంచుకుంటున్నారు. ఇది ఎక్కడో కాదు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిత్యం వెలుగులోకి వస్తున్నాయి.తాగిన మత్తులో ఆకతాయిలు ఖాళీ సీసాలు అక్కడే పగలగొడుతున్నారు. అంతేకాకుండా తరగతి గదుల కిటికీలు, బెంచీలు, దర్వాజాలను ధ్వంసం చేస్తున్నారు. ఉదయాన్నే పాఠశాలకు విద్యార్థులు ..మిగతా 2లో

# విద్యార్థుల భవితకు పకడ్బందీ చర్యలు





## జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో :** గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కొరకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం సమారిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ సహకారంతో పునరుద్ధరించిన జిల్లాలోని కాగజ్ నగర్ మండలం లైంగుడ గ్రామపంచాయతీ పరిధిలోని మారేపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ హర్ష్ చౌదరి, మండల పరిషత్ అభివృద్ధి ..మిగతా 2లో

# కలెక్టరేట్ భవనానికి ముహూర్తం ఖరారు

## 30న సీఎం చేతుల మీదుగా పండుగ వాతావరణంలో కలెక్టరేట్ ప్రారంభోత్సవం

## రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** కరీంనగర్ జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ఈనెల 30న ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పండుగ వాతావరణంలో ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ప్రధాన ద్వారంతో పాటు కార్యాలయ భవనాన్ని సుందరంగా అలంకరించాలని, స్వాగత తోరణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం ..మిగతా 2లో

అక్షిత
People's voice
AKSHITHA NATIONAL DAILY
శుక్రవారం ।25। సెప్టెంబర్ । 2026

## విద్యార్థుల భవితకు పకడ్బందీ చర్యలు



**మొదటి పేజీ తరువాయి...**

అధికారి ఉజ్వల్ కుమార్, సమారిటన్స్ ఫర్ ది నేషన్ వ్యవస్థాపకుడు పి.రామ్ కుమార్, సంస్థ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా, మండల పరిపాలనతో పాటు లైంగుడ గ్రామ పంచాయతీ చేసిన అభ్యర్థన మేరకు సమారిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ సుమారు 2.20 లక్షల రూపాయల వ్యయంతో పాఠశాల పునరుద్ధరణ పనులకు సహకారం అందించడం జరిగిందని తెలిపారు. ఈ పునరుద్ధరణ ద్వారా పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన, సౌకర్యవంతమైన అభ్యసన వాతావరణం కల్పించడం జరిగిందని తెలిపారు. మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాలలోని విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఎపి ఓ, సంబంధిత అధికారులు, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడి... అపవిత్రం





**మొదటి పేజీ తరువాయి...**

వచ్చేసరికి ఖాళీ సీసాలే దర్శనమిస్తున్నాయి. పగిలిన సీసం ముక్కలు విద్యార్థులకు గుచ్చుకునే ప్రమాదం పొంచి ఉంది. పాఠశాలకు చుట్టూ ఉన్న ప్రహరీ గోడకు ఉన్న గేటుకు తాళం వేయకపోవడంతో ఆకతాయిలు లోనికి ప్రవేశించి మార్చుకున్నారు. అడ్డాగా జూదరులు సైతం అడ్డగా మార్చుకున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా గేటుకు తాళం వేయకపోవడంతో పాఠశాల ఆవరణలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు మేకలకు ఆహారంగా మారుతున్నాయి. పాఠశాల పరిశుభ్రత ను దృష్టిలో పెట్టుకొని అన్ని గేట్లకు తాళాలు వేసి ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని పలువురు వేడుకుంటున్నారు. దీనిపై పోలీసు శాఖ పెట్రోలింగ్ నిర్వహించి ఆకతాయిలను పట్టుకుని శిక్షించాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**మమ్మల్ని చదువుకోనివ్వండి: విద్యార్థులు**

మమ్మల్ని చదువుకోనివ్వాలంటూ పాఠశాల విద్యార్థులు ఆకతాయిలను వేడుకుంటున్నారు. తాము చదువుకోవాలంటే ఆకతాయిలు చేసే పనులతో తాము చాలా ఇబ్బందులకు గురవుతున్నామని పాఠశాల విద్యార్థులు తెలిపారు. ఇకనైనా ఇలాంటి పనులు మానుకోవాలని చేతులెత్తి దండం పెడుతున్నారు.

# కలెక్టరేట్ భవనానికి ముహూర్తం ఖరారు

**మొదటి పేజీ తరువాయి...**

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. కలెక్టరేట్ ప్రారంభోత్సవం సందర్భంగా భవనం పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. ప్రధాన ద్వారం, కలెక్టర్ కార్యాలయం, ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలతో పాటు ఇతర ముఖ్య ప్రాంగణాలను సుందరంగా అలంకరించాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి ప్రారంభోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రతి ప్రాంతంలో అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

"తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ప్రాంగణం పరిశీలన"సమీక్ష అనంతరం మంత్రి పొన్నం



ప్రభాకర్ ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ఏర్పాటు చేస్తున్న ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కూడా చర్చించారు. కలెక్టర్ నూతన ఛాంబర్, సమావేశ మందిరంతో పాటు ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి రాక కోసం నూతనంగా నిర్మించిన హెలిప్యాడ్‌ను కూడా మంత్రి పరిశీలించారు. హెలిప్యాడ్‌కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో చేరుకున్న తర్వాత కలెక్టరేట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం నూతన కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేయనున్నారు. ఆ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సీఎం పర్యటనను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలతో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్వో స్వామి, ఆర్డీవో షర్మిల, ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి :** జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలు సబ్‌సెంటర్లలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పి.హెచ్.సి లు, సి.హెచ్.సిల వైద్యాధికారులు, జిల్లా టిబి, కుష్టు, ఎన్సిడి,ఎమ్ హెచ్ ఎన్, ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని పి.హెచ్.సిలు, సి.హెచ్.సి లు, సబ్‌సెంటర్లలో మందుల లభ్యత, సిబ్బంది నిర్వహణ, మండల స్థాయి ఆరోగ్య సిబ్బంది , నర్సింగ్ సిబ్బంది విధుల కేటాయింపు, ల్యాబ్ టెక్నీషియన్ల నియామకం, స్వీపర్లు, ఇతర కంటింజెన్సీ సిబ్బంది నియామకం వంటి అంశాలను సమీక్షించారు. పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉన్న మానవ వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.

మందుల కొరతపై ప్రత్యేకంగా సమీక్షించిన కలెక్టర్, అవసరమైన మందులకు ముందుగానే ఇండెంట్‌లు సమర్పించాలని, సరఫరాలో జాప్యం జరిగితే వివరాలను నమోదు చేసి నివేదించాలని ఆదేశించారు. ప్రతి నెల 15, 30 తేదీల్లో మందుల ఇండెంట్‌లు, సరఫరా పరిస్థితి, పెండింగ్‌లో ఉన్న మందుల వివరాలతో నివేదిక సమర్పించాలని సూచించారు. రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా ప్రత్యామ్నాయాలపై కూడా దృష్టి సారించాలని తెలిపారు.

పి.హెచ్.సిల్లో రోగుల రద్దీకి అనుగుణంగా సిబ్బంది విధులను పునర్వ్యవస్థీకరించాశీలని కలెక్టర్ సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో రోగుల రద్దీని పరిశీలించి, అవసరానికి అనుగుణంగా సిబ్బంది షిఫ్టులను రూపొందించాలన్నారు. సిబ్బంది కొరత ఉన్నట్లు భావించిన చోట ముందుగా అందుబాటులో ఉన్న మానవ వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని, నిజమైన కొరత ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

సబ్‌సెంటర్లలో లు నిర్దేశిత రోజుల్లో విధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొదటి, మూడవ వారాల్లో గురువారాలను ప్రత్యేక సమీక్ష/ఫీల్డ్ కార్యక్రమాలకు కేటాయించి, మిగిలిన రోజుల్లో సబ్‌సెంటర్లలో సేవలు అందించేలా విధి నిర్వహణను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ప్రతి పి.హెచ్.సి వైద్యాధికారి తన పరిధిలోని సబ్‌సెంటర్లను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సబ్‌సెంటర్ల పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుని సబ్‌సెంటర్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైన ఫాగింగ్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ స్క్రీనింగ్‌ను వేగవంతం చేయాలి అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలకు గ్రామాల వారీగా, ఆశా వారీగా లక్ష్యాలను నిర్దేశించి, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అధిక రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు తదితరులను ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైన చికిత్స అందేలా చూడాలన్నారు. స్క్రీనింగ్‌లో వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

అదేవిధంగా టీకా కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన బాలికలకు హెచ్పీవీ టీకాపై అవగాహన కల్పించి, కార్యక్రమాన్ని నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని కూడా సమీక్షించారు.

హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ లో టీవీ కేసుల నమోదు, చిన్నారుల టీకా కార్యక్రమం, స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆరోగ్య స్క్రీనింగ్, కార్యక్రమం కింద ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ప్రసవాల వివరాలను కలెక్టర్ పీహెచ్‌సీ వారీగా సమీక్షించారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదైన డెంగ్యూ, కుష్ఠు (లెప్రసీ), టిబి కేసుల వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఆరోగ్య కార్యక్రమాల అమలులో ప్రతి వైద్యాధికారి బాధ్యతతో వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, జిల్లా వైద్యాధికారి డా. ఏ. శ్రీనివాసులు, జిల్లా డిప్యూటీ వైద్యాధికారి, పి.హెచ్.సి లు, సి.హెచ్.సిల వైద్యాధికారులు, ప్రాజెక్టు అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లి పీహెచ్‌సీ నిర్మాణ పనులు అక్టోబర్ 5లోగా పూర్తి చేయాలి

**పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి..**

**మౌలిక వసతులు ముందుగానే సిద్ధం చేయాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం పరిశీలించారు. గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్ దేవ సహాయం సంబంధిత అధికారులతో కలిసి ఆయన నిర్మాణ స్థలాన్ని సందర్శించి పనుల పురోగతిని, భవన నిర్మాణ నాణ్యతను పరిశీలించారు.

ఈ సందర్భంగా నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న పనుల వివరాలను పరిశీలించారు. భవన నిర్మాణంలో వినియోగిస్తున్న సామగ్రి, పనుల నాణ్యత, నిర్మాణ ప్రమాణాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి అక్టోబర్ 5వ తేదీలోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తి చేయడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైన చోట అదనపు సిబ్బందిని, వనరులను వినియోగించి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో నాణ్యత విషయంలో మాత్రం ఎలాంటి రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. భవన నిర్మాణంలో నిర్దేశించిన సాంకేతిక ప్రమాణాలు, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

పీహెచ్‌సీ భవనం ప్రజల ఆరోగ్య సేవలకు ఉపయోగపడే కీలకమైన ప్రభుత్వ భవనం కావడంతో నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. భవనం దీర్ఘకాలం మన్నికగా ఉండేలా నిర్మాణ పనులు చేపట్టాలని, నాణ్యతలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్ నాణ్యతను పరిశీలించడంతో పాటు, పనులు నిర్దేశిత ప్రమాణాల ప్రకారం జరుగుతున్నాయా లేదా అనే అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులకు సూచించారు. పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అన్నారు.

నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులను ముందుగానే సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. భవన నిర్మాణంతో పాటు వైద్య సేవలకు అవసరమైన సదుపాయాలు, ఇతర మౌలిక వసతులను కూడా సిద్ధం చేయాలని సూచించారు.

పీహెచ్‌సీ ప్రారంభించే సమయానికి భవనం పూర్తిస్థాయిలో వినియోగానికి సిద్ధంగా ఉండాలని, ప్రజలకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు సమర్థవంతంగా అందేలా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, భవనం నిర్మాణం పూర్తయిన వెంటనే ప్రజలకు సేవలు అందుబాటులోకి వచ్చేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎదురయ్యే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, గడువు పొడిగింపులకు అవకాశం లేకుండా ముందస్తు ప్రణాళికతో పనులు కొనసాగించాలని సూచించారు.

# దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం




**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండలం, నేలపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ జీ వసంత నాగేష్ హాజరై వారి చేతుల మీదుగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ జయంత్ కుమార్,డాక్టర్ నరేష్ లు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ఉచితంగా అందజేశారు. అనంతరం 80,884 రూపాయలు విలువ గల 2340 నోట్ బుక్స్ ను ఉప సర్పంచ్ సిహెచ్ బాలరాజు, వార్డ్ మెంబర్లు అనసూయ,స్రవంతి, కవిత, సంజీవరెడ్డి, పాఠశాల చైర్మన్ భార్గవి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉచిత వైద్యంతోపాటు నోట్ బుక్స్ ను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.గిరిధర్ బాబు, వి సుజాత,ఎస్ మాధవి, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, దివిస్ పరిశ్రమ ప్రతినిధులు జీ వెంకటేశ్వర్లు,జే. శివకృష్ణ లు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే ను పరామర్శించిన జర్నలిస్ట్ సంఘం (టి యు డబ్ల్యూ జే )ఐ జి యు నాయకులు



**కొల్లాపూర్ అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి బీరం లక్ష్మారెడ్డి అనారోగ్యంతో గత వారం రోజుల క్రితం స్వర్గస్తులైనారు.గురువారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి స్వగ్రామం సింగోటం గ్రామంలో వ్యవసాయ క్షేత్రంలో ఉన్న మాజీ ఎమ్మెల్యేను ఇండియన్ జర్నలిస్టు సంఘం నాయకులు టీయూడబ్ల్యూజే,ఐజియూ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ పరామర్శించారు.బీరం లక్ష్మా రెడ్డి చిత్రపటం ముందు నివాళ్ళు అర్పించారు.ఆయన వెంట వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు తలకంటి శ్రీనివాస్ రెడ్డి,యూనియన్ నాయకులు ముళ్లపాటి కాశీనాథ్, మంగదొడ్డి రాములు, అబ్బినేని రమేష్ రావు, సంగనమోని రాములు, నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా ప్రచార కార్యదర్శి చీకిరాల పట్టాభి,జిల్లా యూనియన్ నాయకులు వెంకట స్వామి,విజయ్ రెడ్డి,పరశు రాములు,బాలకృష్ణ యాదవ్, చాంద్ పాషా,చారి,వెంకటేష్,సురేష్,సందీప్,ఖాదర్ పాషా, పరశురామ్,శరత్,తదితరులు ఉన్నారు.

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు 'దొడ్డి కొమరయ్య' పేరు పెట్టాలని డిమాండ్: 'సిరిపురం ఖేజూ' విజ్ఞప్తి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** వరంగల్ జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఎయిర్‌పోర్టుకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, అమరుడు దొడ్డి కొమరయ్య గారి పేరు పెట్టాలని కురుమ యువ చైతన్య సమితి (ఖేజూ) సిరిపురం శాఖ ప్రతినిధులు ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఖేజూ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన దొడ్డి కొమరయ్య త్యాగాన్ని స్మరించుకుంటూ వరంగల్ విమానాశ్రయానికి ఆయన పేరును పెట్టడమే సముచితమైన గౌరవమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కంకల మల్లేశం, పెద్ద కురుమ మోటె శ్రీశైలం, షెల్కోజీ, బల్గూరి మల్లేశం, కార్యదర్శి దయ్యాల శ్రీశైలం, ప్రచార కార్యదర్శి బల్గూరి ఉపేందర్, ఉపాధ్యక్షులు అనిల్ కుమార్, కంకల నవీన్, మోటె నాగరాజు, మోటె శివకుమార్, ముద్దెల్లి జంగులు, కంకల జంగులు, దయ్యాల బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావుపేట గేటు వద్ద ఇమ్రాన్ చికెన్ సెంటర్ ప్రారంభం



**నర్సాపూర్,అక్షిత ప్రతినిధి :** కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట గేటు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఇమ్రాన్ చికెన్ సెంటర్ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కుతుబుద్దీన్, ఉప సర్పంచ్ రామాంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరై చికెన్ సెంటర్‌ను ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ కుతుబుద్దీన్, ఉప సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ వెంకట్రావుపేట గేటు వద్ద కొత్తగా వ్యాపార సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్థానిక ప్రజలకు అందుబాటులో నాణ్యమైన చికెన్‌ను అందిస్తూ, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వ్యాపారం రోజురోజుకు అభివృద్ధి చెంది నిర్వాహకుడికి మంచి ఆదాయం రావాలని ఆకాంక్షించారు. చికెన్ సెంటర్ నిర్వాహకుడు ఇమ్రాన్ మాట్లాడుతూ స్థానిక ప్రజల ఆదరణతో వ్యాపారాన్ని కొనసాగిస్తూ, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వినియోగదారుల సంతృప్తికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మసూద్ ఇర్ఫాన్ మాజీ ఎంపీటీసీ సయ్యద్ పాషా,దొంతుల దుర్గయ్యతో పాటు స్థానికులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని ఇమ్రాన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

**గ్రామ సర్పంచ్ శంకర్**




**నాగర్కర్నూల్ అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని పద్మన్న పల్లి గ్రామంలో ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శంకర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్బిఐ ఫౌండేషన్ మారుమూల గ్రామాల పేద ప్రజలకు అన్ని రకాల ఎక్రే, స్కానింగ్ ,చేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో సర్పంచ్ శంకర్ మరియు డాక్టర్ లు ఆశ వర్కర్స్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఓపెన్ ఇంటర్ అడ్మీషన్స్ సెప్టెంబర్ 30న చివరి తేదీ



**కుత్బుల్లాపూర్, అక్షిత ప్రతినిధి :** కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ టాస్ ఓపెన్ ఇంటర్ లో అడ్మీషన్స్ అన్నీ కోర్సుల్లో జరుగుతున్నాయి. చివరి తేదీ ఈనెల 30వ తేదీ అని కళాశాల ఎఐ కోఆర్డినేటర్ డా.మబ్బు పరశురామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు నేరుగా కళాశాలలో లేదా ఈ నెంబర్ 9703648173 కు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చు..అని తెలిపారు..

## పంతంగి గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో శోభారాణి

### ఆర్అండ్‌బీ రోడ్డు, పంట కుంటల పనుల పరిశీలన..

### వర్షపు నీటిని ఒడిసిపట్టేలా చర్యలు చేపట్టాలని సూచన



**చౌటుప్పల్ అక్షిత ప్రతినిధి :** పంతంగి గ్రామాన్ని జడ్పీ సీఈవో శోభారాణి గురువారం సందర్శించారు. గ్రామంలో మంజూరైన ఆర్అండ్‌బీ రోడ్డు పనులను పరిశీలించారు. అలాగే గ్రామంలో జరుగుతున్న పంట కుంటల పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామ పరిస్థితులు, అభివృద్ధి పనులపై సిబ్బందితో మాట్లాడారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేలా చర్యలు చేపట్టాలి ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్‌లో తలెత్తే నీటి కొరత, ఇతర అనర్థాలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో పంట కుంటలు, నీటి కుంటలు, ఇంకుడు గుంతలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని సీఈవో శోభారాణి సూచించారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూగర్భ జలాల పెంపునకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలోని చెరువులో పూడికతీత పనులు చేపట్టి, నీరు నిల్వ ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత సుందర్, వార్డు సభ్యులు సప్పిడి ప్రభాకర్‌రెడ్డి, మాధవుని పరమేశ్వరి, శంకర్, పంచాయతీ సెక్రటరీ పద్మజ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మాజీ సర్పంచ్ అంతటి రమేష్‌గౌడ్, కడగంచి చలమందరాజు, కడగంచి జనార్ధన్, పబ్బు లింగస్వామి, కడగంచి వెంకటేశం, బోయ దశరథ, ఏపీవో ఈశ్వరయ్య, ఈసీ రమాదేవి, టీఏ నీల, ఫీల్డ్ అసిస్టెంట్ లలిత తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన కౌన్సిలర్ వంగూరి గోపి



**కోదాడ అక్షిత ప్రతినిధి:** తెలంగాణ పౌర సరఫరాల శాఖ ఆదేశాల మేరకు,రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ డిజిటల్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం కోదాడలో స్థానిక శాసనసభ్యులు ఉత్తం పద్మావతి రెడ్డి ప్రారంభించారు ఆమె ఆదేశాల మేరకు వార్డు కౌన్సిలర్ వంగూరి గోపి తన వార్డులో ఇంటింటికి రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలే ఈ ప్రక్రియ మొదలవడంతో డిజిటల్ కార్డుల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారన్నారు. ప్రజలు నిర్దిష్ట సమయంలో లబ్ధిదారుల రేషన్ షాప్ దగ్గరికి వచ్చి రేషన్ డిజిటల్ కార్డులను తీసుకోగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రీ సర్వేకు వేగం పెంచాలి

### 16 బృందాలతో ప్రక్రియను పూర్తి చేయాలి...

### రైతుల సమక్షంలో పారదర్శకంగా సర్వే...

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా...




**నిర్మల్, సెప్టెంబర్ 24 అక్షిత ప్రతినిధి :** నిర్మల్ జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అధికారులను ఆదేశించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు, వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రీ సర్వేపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్.. జిల్లాలో ఇప్పటివరకు పూర్తయిన సర్వే వివరాలు,



పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న 16 సర్వే యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, 16 ప్రత్యేక బృందాలతో పనులను వేగవంతం చేయాలని సూచించారు.

భూమి యజమాని, సరిహద్దు రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించాలని ఆదేశించారు. సర్వే తేదీ, సమయాన్ని ముందుగానే రైతులకు తెలియజేయాలని సూచించారు. గ్రామాల వారీగా వివరాలను పకడ్బందీగా నమోదు చేసి ఖచ్చితమైన మ్యాపులు రూపొందించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి పొరపాట్లకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సర్వే సందర్భంగా ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని, నిర్దేశిత లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఏ.డీ. ల్యాండ్ సర్వే రికార్డ్స్ విఠల్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు...

## వయోవృద్ధుల హక్కులు, సంక్షేమంపై విస్తృత అవగాహన కల్పించాలి

### వయోవృద్ధుల సమాచార సంచిక, వయోవృద్ధుల చట్టంపై పుస్తకాల విడుదల

### జిల్లా ఎస్పీ సునీత రెడ్డి




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వయోవృద్ధుల హక్కులు, సంక్షేమంపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ సునీత రెడ్డి అన్నారు. అక్టోబర్ 1వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా గురువారం వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీత రెడ్డి చేతుల మీదుగా వయోవృద్ధుల సమాచార సంచిక పుస్తకంతో పాటు తల్లిదండ్రులు వయోవృద్ధుల నిర్వహణ, సంక్షేమ చట్టం--2007కు సంబంధించిన పుస్తకాలను విడుదల చేశారు. అదేవిధంగా వయోవృద్ధుల హక్కులు, సంక్షేమం, వారికి లభించే ప్రభుత్వ సేవలు, చట్టపరమైన రక్షణకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచేలా పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేయనున్న డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం, భద్రతకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు, చట్టపరమైన రక్షణ తదితర అంశాలపై వయోవృద్ధులు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వయోవృద్ధులు తమకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు చట్టపరమైన హక్కులను వినియోగించుకునేలా అవసరమైన సమాచారం అందించాలని, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో సుబ్రహ్మణ్యం, డీ ఎం హెచ్ ఓ భాస్కర్ నాయక్ , డియర్ డివో రామ మహేశ్వర్ , జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి , సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు, సీడీపీఓ లు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ప్రభుత్వ యంత్రాంగం అలెర్ట్‌గా ఉండాలి..

### భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట...



**భద్రాచలం, అక్షిత న్యూస్:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట గురువారం తెలియజేశారు..

ప్రజలు అత్యవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలను నివారించాలని,చెరువులు, కుంటలు, కాలువలు, వాగులు, నదులు పొంగి పొర్లుతున్నాయని ఈ క్రమంలో ప్రజలు సెల్ఫీలకెళ్ళి,ఫోటోలు దిగడానికి సరదాలకు వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని చెప్పారు..

చేపలు పట్టడం, ఈత కొట్టడం, స్నానం చేయడం లేదా ఇతర అవసరాల కోసం నీటిలోకి దిగడం సాహసాలు చేయవద్దని తెలిపారు.. నదులు వాగుల వద్దకు పిల్లలను వెళ్లకుండా తమ తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు..

లోతట్టు ప్రాంతాలు, కాజ్‌వేలు నీరు ప్రవహించే రహదారుల వద్ద అత్యంత అప్రమత్తంగా ఉండాలని కోరారు..

అధికారులు జారీ చేసే సూచనలు ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, విద్యుత్ స్తంభాలు తెగిపడిన విద్యుత్తు తీగల దూరంగా ఉండాలి.

భారీ వర్షాలు ఈదురు కాలుల సమయంలో చెట్ల కింద నిలబడవద్దన్నారు..ప్రజలకు ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు..

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి

**చేనేత సమస్యల పరిష్కారానికి సీఎం సభను వేదికగా చేసుకుందాం**

**సెప్టెంబర్ 30న సిరిసిల్లలో జరిగే సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి**

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభను కార్మికులు, నేతన్నలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

గురువారం సిరిసిల్ల పట్టణంలో చేనేత మరియు జౌళి కార్యాలయంలో చేనేత కార్మికులు, ఆసాములు,యజమానులతో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు..

అనంతరం మాట్లాడుతూ సెప్టెంబర్ 30న సాయంత్రం 4 గంటలకు అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రతి ఒక్కరూ చేరుకోవాలని, అక్కడి నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి సభా ప్రాంగణం వరకు కదం తొక్కాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా కాలేజ్ గ్రౌండ్‌కు చేరుకున్న అనంతరం కార్మికులు, రైతులు, యువత మధ్య నుంచి సుమారు మూడు కిలోమీటర్ల మేర పాదయాత్రగా సభా ప్రాంగణానికి వెళ్లనున్నారని తెలిపారు.

కార్మిక సంఘాల నాయకులు తమ సమస్యలను లిఖితపూర్వకంగా అందించాలని, ముఖ్యమంత్రి సభకు వెళ్లే సమయంలోనే వినతిపత్రాలను సమర్పించేలా కార్యక్రమం ఏర్పాటు చేస్తామని ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్లలోని నేత కార్మికులు, టెక్స్‌టైల్ రంగ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, ఆసుపత్రి సిబ్బంది తదితర రంగాల్లో పనిచేస్తున్న వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

సుమారు 300 మంది కార్మికులకు సంబంధించిన సమస్య తన దృష్టికి ఇటీవలే వచ్చిందని, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 2023 తర్వాత రావాల్సిన యార్న్ సబ్సిడీ, టెక్స్‌టైల్ పార్కులోని సమస్యలు, కార్మికులకు వేతనాలు సకాలంలో అందకపోవడం వంటి అంశాలపై యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని తెలిపారు. 2016 తర్వాత శిక్షణ కేంద్రాలు అందుబాటులో లేవని కార్మికులు తన దృష్టికి తీసుకొచ్చారని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి సంబంధిత ఏడీతో ఇప్పటికే మాట్లాడినట్లు తెలిపారు. సెప్టెంబర్ 30 తర్వాత కార్మిక సంఘాలతో మరోసారి సమావేశమై శిక్షణ కేంద్రాల ఏర్పాటుపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. వర్కర్ టు ఓనర్ పథకానికి సంబంధించిన షెడ్లను కార్మికులకు అందించాలనే డిమాండ్‌ను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. సిరిసిల్లలో సుమారు 5,600 నుంచి 6,000 మంది కార్మికులు ఉన్నారని, ప్రస్తుతం ఉన్న షెడ్లను దశలవారీగా మరింత మంది కార్మికులకు అందించే అంశాన్ని పరిశీలించాలని గతంలో చర్చించిన విషయాన్ని గుర్తుచేశారు.

సిరిసిల్ల ఆసుపత్రి 200 పడకల నుంచి 350 పడకలకు పెరిగినా అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సంఖ్య అందుకు అనుగుణంగా పెరగలేదని, దీంతో పనిభారం పెరిగిందని కార్మికులు తన దృష్టికి తీసుకొచ్చారని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ సమస్యను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. మున్సిపల్, ఆసుపత్రి, నేత, ఇతర రంగాల కార్మికులకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.

**పేద పిల్లలకు నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం**

సిరిసిల్లలో పేద, కార్మిక కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైందని ఆది శ్రీనివాస్ తెలిపారు. సుమారు 1,500 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం కల్పించే ఈ పాఠశాలలో సెంట్రల్ సిలబస్ తరహాలో విద్య అందుబాటులోకి వస్తుందని చెప్పారు.

సెప్టెంబర్ 30న సిరిసిల్లలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభ కేవలం రాజకీయ కార్యక్రమం మాత్రమే కాకుండా జిల్లాలోని కార్మికులు, నేతన్నలు, పేదలు, రైతులు, యువత తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వేదికగా ఉపయోగించుకోవాలని ఆది శ్రీనివాస్ కోరారు.సిరిసిల్ల అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విప్ విజ్ఞప్తి చేశారు.

# చిగురుమామిడి ఆదర్శ పాఠశాల, కళాశాలలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' అవగాహన ప్రోగ్రాం



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చిగురుమామిడి ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అర్జిత్ కౌర్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో , మిషన్ వాత్సల్య అధికారి సాదినేని రమేష్, చైల్డ్ హెల్ప్‌లైన్ సుందరగిరి సాయికిరణ్ గౌడ్ పోషణ్ అభియాన్ సిబ్బంది రోమిలా, ప్రణీత మరియు మహిళా సాధికారత కేంద్రం నుండి జెండర్ స్పెషలిస్ట్ కవిత పాల్గొని విద్యార్థులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.

డ్రగ్స్ , మత్తు పదార్థాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, కుటుంబంపై, భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాల గురించి వివరంగా వివరించారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.

సోషల్ మీడియాను అత్యంత జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకూడదని హెచ్చరించారు. వ్యక్తిగత వివరాలు, ఫోటోలు లేదా ఇతర సమాచారాన్ని ఎవరికీ ఇవ్వకూడదని తెలిపారు.సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానాస్పద సందేశాలు, లింకులు మరియు వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులను సులభంగా నమ్మవద్దని, ఏదైనా అనుమానాస్పద పరిస్థితి ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.మొత్తంగా, విద్యార్థులు డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, పూర్తి ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని అతిథులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సెయింట్ థామస్ విద్యార్థుల ఎంపిక



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి పట్టణంలోని సెయింట్ థామస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ఇటీవల వనపర్తిలో నిర్వహించిన జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలకు చెందిన అరుణ్, రోహిత్ ప్రతిభ కనబరిచారు. అండర్--16 జావెలిన్ త్రో విభాగంలో అరుణ్, లాంగ్ జంప్ విభాగంలో రోహిత్ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో నిర్వహించనున్న 12వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్--2026లో అరుణ్, రోహిత్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలతో పాటు వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అరుణ్, రోహిత్‌లను అభినందించి రాష్ట్రస్థాయి పోటీల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు.

## ఇడగోటి చంద్రయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తలసాని వెంకట చల్మా రెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ఇడగోటి చంద్రయ్య మరణించడం జరిగింది ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తలసాని వెంకట చర్మ రెడ్డి ఇడగోటి చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు 5,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తలసాని వెంకట చర్మారెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన చంద్రయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యండి నిజాముద్దీన్, ఆవ రామచంద్రయ్య, శ్రీశైలం,జీడిగ రాంరెడ్డి,వార్డు సభ్యులు సందడి పర్వత్ రెడ్డి,అనురాధ, జంగయ్య గౌడ్, యాదయ్య, సికిందర్, మాజీ వార్డు సభ్యులు ఆదిరాల వెంకటయ్య,తాండ్ర వెంకటయ్య,దున్న రామాంజన్,దున్న భాస్కర్, మార్చాల రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వజ్ర లింగం,మేకల పాండు,పోలే రవి,బొచ్చు రామస్వామి,కడ్తల వెంకటయ్య,మేకల కుర్మయ్య, ఆవ బీరయ్య, వట్టేపు రామస్వామి, బాలయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీరం హర్షవర్ధన్‌రెడ్డిని పరామర్శించిన కొప్పునూరు బీఆర్ఎస్ నాయకులు



**చిన్నంబావి, అక్షిత న్యూస్:** కొప్పునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పితృవియోగంతో బాధలో ఉన్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా సింగోటం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీ.శే. బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. బీరం లక్ష్మారెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయం

బీరం లక్ష్మారెడ్డి మృతి కుటుంబానికే కాకుండా ఆయనతో అనుబంధం ఉన్న వారందరికీ తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తగరం లక్ష్మి కురుమయ్య, డైరెక్టర్ డేగ శేఖర్, సీనియర్ నాయకులు మహేశ్వర్‌రెడ్డితో పాటు కొప్పునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సేవా దినోత్సవ వేడుకలు



**నడిగూడెం, అక్షిత న్యూస్:** స్థానిక కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు .జాతీయ సేవా దినోత్సవాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని సేవా దృక్పథంతో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకునేందుకు ఎన్ఎస్ఎస్ యూనిట్లు వేదికగా నిలుస్తాయని జాతీయ సేవా పథకం యూనిట్ 2 అధికారి కర్నాటి శ్రీధర్ అన్నారు. కళాశాలలో ఉన్న రెండు ఎన్ఎస్ఎస్ యూనిట్ల ద్వారా విద్యార్థులు గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేసేందుకు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు .జాతీయ సేవా పథకం యూనిట్ వన్ అధికారి గుండు నాగరాజు అధ్యాపకులు కృష్ణ మహేష్ ఈశ్వర్ శ్రీనివాసరావు కొల్లు శ్రీనివాస్ ఉపేందర్ వీరన్న రజిత సుజాత మదర్ నగేష్ ధనుంజయ్ మణి శైలజ నాగరాణి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడి తల్లికి బీఆర్ఎస్ నేతల పరామర్శ...



**లోకేశ్వరం, సెప్టెంబర్ 24 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం రాయపూర్ కాండ్లి గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ పాత్రికేయుడు షాహిద్ తల్లి ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు గురువారం ఆయన తల్లీ,ని పరామర్శించారు.ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, ముధోల్ నియోజకవర్గ సమన్వయకర్తల కమిటీ సభ్యుడు లోలం శ్యామ్‌సుందర్,మహమ్మద్ షాహిద్, ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్‌సుందర్, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, మాజీ ఎంపీపీ సాగర్, సర్పంచ్ వెంకటేష్, మాజీ సర్పంచ్ దిగంబర్, మాజీ వైస్ ఎంపీపీ సాయన్న, సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు...

# అట్రాసిటీ కేసుల పరిష్కారంలో జాప్యం వద్దు

### బాధితులకు పరిహారం సకాలంలో అందాలి

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య





**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై నమోదైన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు ప్రభుత్వం అందించే పరిహారం సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో చైర్మన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, రోస్టర్ విధానం అమలు, వెనుకబడిన ఖాళీల భర్తీ, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై శాఖల వారీగా సమీక్షించారు. అట్రాసిటీ కేసుల దర్యాప్తు, విచారణలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని వెంకయ్య సూచించారు. బాధితులకు పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. కేసుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్, ఎస్పీలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సిద్దిపేటలో సంచార న్యాయస్థానం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది సత్యనారాయణకు సూచించారు. ఔట్‌సోర్సింగ్ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీలకు వారి కోటా మేరకు అవకాశాలు కల్పించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీల హక్కులు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని, పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాలకు అధికారులు, ప్రజలు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులను ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించాలని, ఇతర అవసరాలకు మళ్లించరాదని చైర్మన్ స్పష్టం చేశారు. లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమ పథకాల అమలులో జాప్యం లేదా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, దుస్తులు, పుస్తకాలు, మౌలిక వసతులు, విద్యా ఉపకార వేతనాలు, భవనాల మరమ్మతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు అందుతున్న రైతు భరోసా, రైతు బీమా, పారిశుద్ధ్య కార్మికులకు కల్పిస్తున్న సదుపాయాలపైనా సమీక్షించారు. అన్ని శాఖల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, వెనుకబడిన ఖాళీల వివరాలను అడిగి తెలుసుకున్న చైర్మన్, ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. శాశ్వత అంగన్‌వాడీ భవనాలు లేని కేంద్రాలకు స్థలాలను గుర్తించి, భవనాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు.

**రూ.1.70 కోట్ల పరిహారం చెల్లింపు**

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, భూ సేకరణలో అసైన్డ్ భూములు కోల్పోయిన ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా పరిధిలో పరిష్కరించగల సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని, కమిషన్ చైర్మన్ సూచనలు, సలహాలను అమలు చేస్తామని చెప్పారు. జనవరి నుంచి ఆగస్టు 31 వరకు జిల్లాలో 109 మంది అట్రాసిటీ కేసుల బాధితులకు రూ.1.70 కోట్ల పరిహారం అందించినట్లు తెలిపారు. వీరిలో 88 మంది ఎస్సీలు, 21 మంది ఎస్టీలు ఉన్నారని వివరించారు. మరో 119 పెండింగ్ కేసులకు పరిహారం చెల్లించేందుకు రూ.1.82 కోట్ల నిధులు అవసరమని, వాటి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, ఈ ఏడాది ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలను కమిషన్ చైర్మన్‌కు వివరించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా అభియోగపత్రాలు దాఖలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఎస్సీ, ఎస్టీల నుంచి వివిధ సమస్యలపై చైర్మన్ బక్కి వెంకయ్య వినతులను స్వీకరించారు.

సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్, రాంబాబు నాయక్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అఖిలేష్‌రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి దేవి, వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకులు కార్మిక పక్షపాతి వినయ్ భాస్కర్‌పై

# దాడికి పాల్పడడం దారుణం...

### దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలిలి

### మన తెలంగాణ ఆటో డ్రైవర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఇసంపల్లి సంజీవ



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్‌పై జరిగిన దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఇసంపల్లి సంజీవ పోలీసులను కోరారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

దాస్యం వినయ్ భాస్కర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల నివేదికతో పాటు మెడికో–లీగల్ నివేదికను పరిగణనలోకి తీసుకుని, చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని సంజీవ కోరారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి, ప్రత్యక్ష సాక్షులు, అందుబాటులో ఉన్న వీడియోలు, ఇతర ఆధారాలను పరిశీలించి బాధ్యులను గుర్తించాలని ఆయన సూచించారు. వినయ్ భాస్కర్‌పై జరిగినట్లు పేర్కొంటున్న ఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి, అసలు ఏం జరిగిందనే విషయాన్ని స్పష్టంగా నిర్ధారించాలని ఆయన కోరారు. ఎవరి ప్రమేయం ఉన్నా, విచారణలో ఆధారాలు బయటపడితే వారికి వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో మన తెలంగాణ ఆటో డ్రైవర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్ రెడ్డి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మడికొండ బాబు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా

# సర్పంచులు పనిచేయాలి



**జీ-రామ్‌జీ పథకంతో గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి**

**పథకం విధివిధానాలను క్షుణ్ణంగా తెలుసుకొని పారదర్శకంగా పనులు చేపట్టాలి**

**గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో నూతనంగా అమలు చేస్తున్న విక్షిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్--జీ రామ్‌జీ పథకం ద్వారా చేపట్టనున్న నూతన పనులు, వాటి విధివిధానాలు,వికసిత్ గ్రామ్ పంచాయతీ ప్రణాళికలపై గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో శిక్షణా అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ముఖ్యఅతిథిగా హాజరై సర్పంచ్‌లకు పథకం అమలు తీరుపై పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ...., గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు గ్రామాల్లో శాశ్వత ఆస్తులు, మౌలిక వసతులు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పథకం ద్వారా పనులను చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు అత్యంత అవసరమైన పనులను గుర్తించి, వాటికి ప్రాధాన్యత క్రమంలో ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.

జీ-రామ్‌జీ పథకం కింద చేపట్టే పనుల విషయంలో సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సంబంధిత అధికారులు పథకం మార్గదర్శకాలు, నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని, ఈ పథకం ద్వారా గ్రామంలో 375 రకాల పనులు చేపట్టేందుకు వీలుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పనులను చేపట్టరాదని, ప్రతి పని నిర్దేశించిన విధివిధానాల ప్రకారమే కొనసాగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి పనులను ఎంపిక చేయాలని తెలిపారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతులు, సహజ వనరుల అభివృద్ధి తదితర అంశాలకు సంబంధించిన అవసరాలను పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

చేపట్టే ప్రతి పని నాణ్యతా ప్రమాణాలతో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని,. పనుల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. పనులు పూర్తయిన తర్వాత కూడా వాటి ప్రయోజనం గ్రామ ప్రజలకు దీర్ఘకాలం అందేలా శాశ్వత ప్రాతిపదికన పనులను చేపట్టాలని కలెక్టర్ అన్నారు

ప్రతి దశలో పారదర్శకత పాటించాలని, పనుల వివరాలు, ఖర్చులు, పురోగతి తదితర అంశాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని తెలిపారు. ప్రజలకు సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పథకం కింద మంజూరయ్యే నిధులను నిర్దేశిత నిబంధనల ప్రకారం మాత్రమే వినియోగించాలని కలెక్టర్ సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన వారికి ఉపాధి అవకాశాలు కల్పించేలా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటూ, గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు.

పథకం అమలుకు సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, గ్రామస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని, పథకం అమలులో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, జిల్లా కలెక్టర్ సూచించారు.

గ్రామాల అభివృద్ధికి అందుబాటులో ఉన్న అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని, జీ-రామ్‌జీ పథకం లక్ష్యాలను సాధించేలా ప్రతి గ్రామపంచాయతీ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు.

అనంతరం పథకం అమలు విధానం, పనుల ఎంపిక, ఆమోద ప్రక్రియ, పనుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులు సర్పంచ్‌లకు వివరంగా అవగాహన కల్పించారు.

ఈ శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిపిఓ శ్రీరాములు, అదనపు డిఆర్డిఓ రాజేశ్వరి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి యశ్వంత్ రావు ,జిల్లాలోని 460 గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

**జిఎంపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం**

**గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం యూనియన్ డైరెక్టర్ బండారు నరసింహ**



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్** తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలో వృత్తిదారుల కార్యాలయంలో గురువారం గుణముని ఐలయ్య అధ్యక్షతన సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం యూనియన్ డైరెక్టర్ బండారు నరసింహ, జిఎంపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ...చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలో నిర్మించిన. 50 లక్షలు రూపాయలతో గొర్రెల మార్కెట్ యార్డ్ వినియోగంలోకి తీసుకురాకుండా నిరుపయోగంగా ఉన్నదన్నారు.మంచినీటి కోసం వేసిన బోరు మోటర్, అదేవిధంగా జీవాలు త్రాగడం కోసం నిర్మించిన నల్లాలు పూర్తిగా ధ్వంసం చేసి దొంగిలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.గొర్రెల, మేకల పెంపకం దారుల అభివృద్ధి కోసం నిర్మించిన గొర్రెల మార్కెట్ యార్డ్ వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ కి వినతి పత్రంను అందజేశారు .అదేవిధంగా గొర్రెల మేకలకు ఇవ్వవలసిన నట్టల నివారణ మందులు,ప్రతి గ్రామంలో మూగజీవాలకు త్రాగడానికి నీటి తొట్లను ఏర్పాటు చేసి త్రాగునీటి సౌకర్యం అందించాలని తెలిపారు.

మూగజీవాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేసి పెంపకం దారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి, జీఎంపీస్ చౌటుప్పల మండల అధ్యక్షులు భీమనగని బాలరాజ్,మున్సిపల్ కన్వీనర్ గుణమోని ఐలయ్య, జి ఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నారీ వెంకటేశం, నాయకులు గజ్జి పాండు, గడగోటి జంగయ్య, జెనిగల యాదయ్య, అరిగే బీరప్ప, గాజుల అంజయ్య లు పాల్గొన్నారు.

## ఘనంగా పూజాలందుకున్న ఘననాథుడు



**పరిగి అక్షిత, ప్రతినిధి:** దోమ మండల కేంద్రంలో గురువారం జరిగిన ఘననాథుడు పూజలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. దోమలోని శివాలయం ఆవరణలోనీ వినాయకుడికి మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి దుంపతుల ద్వారా అర్చకులు శేషాద్రి రావు పూజలు చేయించారు. కుదురుమళ్ళ అరుణ్ తరుణ్ కుమార్ రెడ్డి లు చేయించిన అన్న ప్రసాదం లో భక్తులు పాల్గొన్నారు గణేషుడిని స్థానిక సర్పంచ్ శివ కుమార్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఖాజా పాషా, వార్డ్ సభ్యులు మైను, హరే కృష్ణ కమిటీ నిర్వాహకులు, యువకులు, గ్రామ పెద్దలు మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలతో విలువైన వస్తువుల తయారీపై విద్యార్థులకు అవగాహన




**జగిత్యాల అక్షితబ్యూరో:** జిల్లాలోని కొరుట్ల మండలం కల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 'స్వచ్ఛతా హీ సేవా--2026' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు "వేస్ట్ టు వెల్త్", వ్యర్థ పదార్థాలను ఉపయోగించి పునర్వినియోగ వస్తువుల తయారీ, అలాగే నాలుగు రకాల వ్యర్థాల వేరు చేయడం పై అవగాహన కల్పించారు. వ్యర్థాలను సక్రమంగా వేరు చేసి, పునర్వినియోగం ద్వారా విలువైన వస్తువులను తయారు చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణకు కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం నాలుగు రకాల వ్యర్థాల వేరు చేయడం మరియు వ్యర్థాల నిర్వహణపై క్విజ్ పోటీ నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 36,116/-వేలకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న ఉత్కం భాను చెందర్ గౌడ్



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మండలం లోని ముస్త్యాల గ్రామం లో శ్రీ అభయాంజనేయ స్వామి హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు పూజలు అందుకున్న విగ్నేశ్వరుని మహా లడ్డు ప్రసాదన్ని, బుధవారం రాత్రి వేలం వెయ్యగా, ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన ఉత్కం భానుచందర్ గౌడ్ పాల్గొని 36,116/- వేల కు మహా లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు.ఈ కార్యక్రమం లో శ్రీ అభయాంజనేయ స్వామి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జాల జంగయ్య యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ సర్పంచ్ డా : రాజునాయక్



**రంగా రెడ్డి అక్షిత బ్యూరో:** నందివనపర్తి గ్రామానికి చెందిన జాల జంగయ్య యాదవ్ అనారోగ్యం కారణంగా తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ డా: రాజునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతిడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంత రం మాట్లాడుతూ జంగయ్య కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. పరామర్శించిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ జెనిగే శ్రీశైలం, 5 వ వార్డు సభ్యులు యంజాల విజేత చంద్రకాంత్, 6 వ వార్డు సభ్యులు నిట్టి బీరప్ప, సీనియర్ నాయకులు ముచర్ల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట ప్రభుత్వ బాలికల పాఠశాల దుస్థితిని మార్చండి సార్లు....

### కనీస వసతులు కల్పించాలని బాలికల డిమాండ్



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట పట్టణంలోని ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కనీస వసతుల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. విద్యార్థులకు తాగునీరు కూడా అందుబాటులో లేకపోవడంతో మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించి దాహార్తిని తీర్చారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నప్పటికీ, భోజనం చేసేందుకు సరైన వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిసిన సమయంలో పాఠశాల ఆవరణలో నీరు నిలిచి, విద్యార్థులు నీటిలోనే నిలబడాల్సిన పరిస్థితి నెలకొంటోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామని చెబుతున్నప్పటికీ, కాజీపేటలోని ఈ పాఠశాలలో కనీస వసతులు లేకపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

## కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఖాళీ ఉన్న పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ




**చేర్యాల అక్షిత ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలోని కేజీబీవీ ఉ జూనియర్ కళాశాల లో 3 ఖాళీ పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి. పోస్టు ఖాళీల వివరాలు..1, హెడ్ కుక్ (కాళీ1)10వ తరగతి ఉత్తీర్ణత ఉండాలి, 2, అసిస్టెంట్ కుక్ (కాళీ1) 7వ తరగతి ఉత్తీర్ణత ఉండాలి,3, వెట్ స్వీపర్ (కాళీ1) 7వ తరగతి ఉత్తీర్ణత ఉండాలి. ఖాళీగా ఉన్న పోస్టులకు చేర్యాల మండలానికి చెందిన మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి,వేతనం: నెలకు రూ.9,750/-, అవసరమైన డాక్యుమెంట్లు: ౧ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో౧ ఆధార్ కార్డు జిరాక్స్, ౧ విద్యార్హత సర్టిఫికెట్లు జతపరచి ఈనెల తేదీ: 25.09.2026 నుండి 30.09.2026 తేదీ వరకు ఆసక్తి గలవారుబి స్పెషల్ ఆఫీసర్, కేజీబీవీ అండ్ జూనియర్ కళాశాల చేర్యాల మండలం సిద్దిపేట జిల్లా అని దరఖాస్తు చేసుకోవాలని చేర్యాల ఎంఈఓ బి. నరేందర్ తెలిపారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి
# ప్రణాళికలు రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత



**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో:** జిల్లాలోని గ్రామపంచాయతీలలో వి బి జి రామ్ జి పథకం ద్వారా వికసిత్ గ్రామపంచాయతీ క్రింద గ్రామాల అభివృద్ధికి గ్రామ సభలలో అవసరమైన పనులను గుర్తించి అభివృద్ధికి చర్యలు చేపట్టే ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏ పి ఓ లు, సాంకేతిక సహాయకులు, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్ లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వి బి జి



రామ్ జి పథకం ద్వారా గ్రామపంచాయతీగా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి గ్రామసభల ద్వారా తీర్మానాలు చేయాలని, గ్రామాలలో జనాభా పెరుగుదల, గ్రామాలు విస్తరిస్తున్నందున ప్రజలకు అవసరమయ్యే పనులను గుర్తించాలని తెలిపారు. వి బి జి రామ్ జి పథకం క్రింద 370 రకాల పనులు చేపట్టవచ్చని, అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అదనపు గదులు, వి.ఓ. భవనాలు, పాఠశాలలలో మూత్రశాలలు, ప్రహరీ కూడా, మురుగు కాలువలు, జలసిరి పథకం ద్వారా నీటి కుంటలు, ఊట కుంటలు, పంట కుంటలు వంటి అనేక పనులు చేపట్టవచ్చని తెలిపారు. ప్రజలు, విద్యార్థుల అవసరాలకు గుర్తించాలని, గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలకమని, గ్రామాల అభివృద్ధి ప్రణాళికలో సర్పంచులు భాగస్వాములు కావాలని తెలిపారు. ఇప్పటికే చాలా పనులను మంజూరు చేయడం జరిగిందని, వాటిని త్వరగా పూర్తి అయ్యేలా సర్పంచ్ లు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం గ్రామాల పారిశుధ్యంపై అవగాహన, స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా నిర్మించిన మరుగుదొడ్లను వినియోగించడం పై ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల విద్యాభ్యాసానికి ప్రీ ప్రైమరీ దశ ఎంతో కీలకం

### ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రీ ప్రైమరీ తరగతులను తరగతి గదుల్లో విద్యార్థులకు అందిస్తున్న బోధనా విధానం, విద్యార్థుల హాజరు, వారికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించిన, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల విద్యాభ్యాసానికి ప్రీ ప్రైమరీ దశ ఎంతో కీలకమని, ఈ దశలోనే విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి, భాషా పరిజ్ఞానం, సంఖ్యా జ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు పెంపొందేలా బోధనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆటలు, కథలు, పాటలు, చిత్రాలు, వివిధ విద్యా కార్యకలాపాల ద్వారా చిన్నారులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధన అందించాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతి విద్యార్థి విద్యా సామర్థ్యాన్ని నిరంతరం పరిశీలిస్తూ, వెనుకబడుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. చిన్నారులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా తల్లిదండ్రులతో సమన్వయం చేసుకోవాలని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన, సురక్షితమైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. ప్రీ ప్రైమరీ తరగతులకు హాజరవుతున్న చిన్నారులకు అవసరమైన ఫర్నిచర్, తాగునీరు, పరిశుభ్రమైన తరగతి గదులు, మరుగుదొడ్లు, ఆటలు మరియు అభ్యసనకు అవసరమైన విద్యా సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిన్నారుల వయస్సు, అభ్యసన స్థాయికి అనుగుణంగా తరగతి గదులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల సామర్థ్యాలను బలోపేతం చేయడం ద్వారా తదుపరి తరగతుల్లో వారు మెరుగైన విద్యా ప్రగతిని సాధించేలా పునాది వేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, ఈడబ్ల్యూడీసీ ఈఈ రామచందర్, ఇంజనీరింగ్ అధికారులు, వంగూరు తహసీల్దార్ మురళీమోహన్, ఎంపీడీవో శారద, మండల విద్యాధికారి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి మండల సమైక్య 17వ వార్షిక సర్వసభ్య సమావేశం



**నర్సాపూర్,అక్షిత ప్రతినిధి:** కౌడిపల్లి మండల సమైక్య ఆధ్వర్యంలో 17వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్, డీసీసీబీ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ హాజరయ్యారు. అలాగే స్థానిక సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, సభ అధ్యక్షురాలు పున్నెమ్మ, కార్యదర్శి, కోశాధికారి హాజరైనారు

ఈ సందర్భంగా ఏపీఎం సంగీత మాట్లాడుతూ మండల సమైక్య ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, మహిళా సంఘాల కార్యకలాపాలు, సభ్యుల ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలిపారు. మహిళా సంఘాలు మరింత బలోపేతం కావడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు ఈ సమావేశంలో సీసీలు ఉమా శంకర్,శ్రీకాంత్ చారి, రజిత మరియు అకౌంటెంట్ తులసి, ఆపరేటర్ శ్రీనివాస్ వివో ఏ లు పాల్గొన్నారు.

## వయెవృద్ధుల దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



**మేడ్చల్, అక్షిత బ్యూరో:** మహిళ శిశు వికలాంగుల, వయోవృద్ధులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయెవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఈ నెల 24 నుండి అక్టోబర్ 1 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ ఆహ్మద్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రములో జిల్లా సంక్షేమ ఆధికారి శారద, డి ఆర్ డి ఏ సాంబశివ రావు, డి ఈ ఓ రేణుక దేవి తదితరులు పాల్గొన్నారు.